నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

ఆదివారం 24 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 24, 2023

YADADRI BHUVANAGIRI

పేజీలు : 8
PAGES

# ముక్కోటి వైభవం

## భక్తి శ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

- ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన లక్ష్మీనరసింహుడు
- కిక్కిరిసిన యాదగిరిగుట్ట ఆలయం
- అధ్యయనోత్సవాలకు శ్రీకారం

8లో..



వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం అనంతరం స్వామివారి ఊరేగింపు

యాదగిరిగుట్ట, డిసెంబర్ 23 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయం, పాత గుట్ట క్షేత్రంలో శనివారం వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామివారు వైకుంఠనాథుడిగా ఉదయం 6.42నుంచి 8గంటల వరకు ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చారు. అనంతరం వైకుంఠనాథుడిని గరుఢ వాహనంపై తిరుమాఢవీధుల్లో ఊరేగించారు. వేలాది మంది భక్తులు స్వామివారిని కనులారా వీక్షించి తరించారు. భక్తులతో ప్రధానాలయ ప్రాంగణం కిక్కిరిసింది. కాగా, లక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయంలో ఉదయం తొళక్కంతో అధ్యయనోత్సవాలకు శ్రీకారం చుట్టారు. సాయంత్రం విష్ణుమూర్తిని మత్స్యావతారంపై అలంకరించి సేవను ఊరేగించారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా స్వామివారు ఆదివారం ఉదయం వేణుగోపాలస్వామి, సాయంత్రం గోవర్ధనగిరిదారిగా దర్శనమివ్వనున్నారు.

– యాదగిరిగుట్ట, డిసెంబర్ 23

# గజగజ

**రోజురోజుకూ పడిపోతున్న ఉష్ణోగ్రతలు**

## రాత్రివేళల్లో తీవ్ర చలిగాలులు

## జిల్లాలో కనిష్ఠంగా 11 డిగ్రీలు నమోదు

యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 23 (నమస్తే తెలంగాణ) : చలి పంజా విసురుతున్నది. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పడిపోతుండడంతో వణుకు పెరుగుతున్నది. రాత్రివేళ శీతల గాలులతో ఇగం చంపేస్తున్నది. వారం రోజులుగా వాతావరణంలో తీవ్ర మార్పులు వచ్చాయి. దాంతో ఒక్కసారిగా చలి తీవ్రత పెరిగింది. ఉష్ణోగ్రతలు అంతకంతకూ పడిపోతున్నాయి. ముఖ్యంగా రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీల మేర తక్కువ రికార్డ్ అవుతున్నాయి. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో 11.4, నల్లగొండలో 11.45, సూర్యాపేట జిల్లాలో 14.7 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతలు సైతం పడిపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో మంచు దట్టంగా కురుస్తుండగా.. ఉదయం తొమ్మిదైనా సూర్యుడు కనిపిస్తలేడు. ఉదయం తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వచ్చే పాల వ్యాపారులు, కూరగాయల రైతులు, కార్మికులు, కూలీలు చలితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

– యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 23 (నమస్తే తెలంగాణ)



నల్లగొండలో శనివారం తెల్లవారుజామున కురుస్తున్న మంచు

# సీఎంఆర్ పెనాల్టీ ₹15కోట్లకు పైనే..

## జిల్లాలో 16 డిఫాల్ట్ మిల్లులు.. కోట్లాది రూపాయల బకాయి

### పట్టించుకోని అధికారులు.. బకాయిలున్నా మళ్లీ ధాన్యం కేటాయింపు



2లో..

ప్రభుత్వానికి నిర్ణీత గడువులోపు సీఎంఆర్ అందించాల్సిన మిల్లులు బియ్యాన్ని ఇవ్వకుండా డిఫాల్ట్ అయ్యాయి. అధికారిక లెక్కల ప్రకారం జిల్లాలో 16 డిఫాల్ట్ మిల్లులు ఉండగా.. వాటి నుంచి దాదాపు 15 కోట్ల రూపాయలకు పైనే బకాయిలు ఉన్నట్లు తెలుస్తుంది. నిబంధనల మేరకు డిఫాల్ట్ మిల్లుల నుంచి ప్రభుత్వానికి 25 శాతం అదనంగా బియ్యం చెల్లించాల్సి ఉంటుంది. కానీ.. అధికార యంత్రాంగం ఎందుకు సేకరించడం లేదో.. వాటి పట్ల ఎందుకు కఠినంగా వ్యవహరించడం లేదో అనేక అనుమానాలకు తావిస్తున్నది. డిఫాల్ట్ అయిన మిల్లులకు తిరిగి ధాన్యం ఇవ్వకూడదు. కానీ.. అలాంటి వారికి వందల కోట్ల రూపాయల విలువైన ధాన్యం మళ్లీ మళ్లీ ఎలా ఇచ్చారో అర్థం కాని పరిస్థితి.

– సూర్యాపేట, డిసెంబర్ 23 (నమస్తే తెలంగాణ)



నల్లగొండలో ముస్తాబైన తెలుగు బాప్టిస్టు చర్చి

# క్రిస్మస్ సందడి

## జిల్లా వ్యాప్తంగా చర్చిలు ముస్తాబు

3

క్రైస్తవులకు పవిత్రమైన పండుగ క్రిస్మస్. ఈ వేడుక వస్తుందంటే చాలు వారం రోజుల ముందు నుంచే సందడి నెలకొంటుంది. ఇప్పటికే క్రైస్తవులు తమ ఇండ్లపై స్టార్స్‌ను వెలిగించారు. ఏసుక్రీస్తు జనన వేదికలైన పాకలకు ఏర్పాట్లు, క్రిస్మస్‌కు ఉపయోగించే వస్తువుల కొనుగోళ్లలో నిమగ్నమయ్యారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రధాన చర్చిలను విద్యుద్దీపాలతో అలంకరించారు. కాగా, ముందస్తుగా పలుచోట్ల మినీ క్రిస్మస్ సంబురాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.